# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

మంగళవారం | 25 | జూన్ | 2024    పేజీలు: 10


## మంత్రిని కలిసి నిధులు విడుదల చేయాలని కోరిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి,జూన్ 24 (ప్రజాజ్యోతి): రాష్ట్ర రెవెన్యు మరియు గ్రుహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భువనగిరి నియోజకవర్గంలోని సింగన్నగూడెం, హుస్సేనాబాద్, కొండమడుగు, బీబినగర్,ేంవణవల్లి, జిబ్లాక్ పల్లి నందుగల అసంపూర్తిగా వున్న 641 డబుల్ బెడ్రూం ఇండ్లకు పెండిగ్ లో వున్న పనులను పూర్తి చేయుటకు,4.62కోట్ల నిదులను మంజూరు చేయాలని కోరిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి వెంటనే నిధులు విడుదల చేయడానికి కృషి చేస్తానని అన్నారని ఇక ప్రజలకు డబల్ బెడ్ రూం కష్టాలు తీరిపో తాయని అన్నారు.



## మండల స్థాయి ప్రజావాణికి

# అనూహ్య స్పందన

**మొదటిసారి నిర్వహించిన ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 1706 దరఖాస్తులు**

**మండల స్థాయి టీం ఫిర్యాదుల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి.**

**ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**రాబోయే రోజుల్లో ప్రజావాణిని మరింత పటిష్ట పరుస్తాం**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్లగొండ కలెక్టరేట్ జూన్ 24, (ప్రజా జ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మొదటిసారిగా మండలాలలో పూర్తిస్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం కావాలని, జిల్లా స్థాయి వరకు ఫిర్యాదుదారులు రాకూడదన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే నూతన పంథాలో ఆలోచించి మండల స్థాయి ప్రజావాణి కి ప్రాధాన్యత ఇస్తూ ఇకపై ప్రతి సోమవారం మండలాలలో జిల్లాలో మాదిరిగానే ప్రజావాణి నిర్వహించాలని గత వారం రోజులుగా చేస్తున్న కసరత్తు ఫలించింది. ఈ మేరకు ఆయన జిల్లా అధికారులను, మండలాల ప్రత్యేక అధికారులుగా నియమించడమే కాకుండా, ప్రజావాణి నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూరుస్తూ, ప్రజావాణి కార్యక్రమం ఎలా నిర్వహించాలో ముందే శిక్షణ ఇస్తూ తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి.మొదటి రోజే జిల్లా వ్యాప్తంగా 33 మండలాలలో సుమారు 1706 దరఖాస్తులు ప్రజావాణి ..మిగతా 2లో



2

## కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



## హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ.7 కోట్లు మంజూరు

2

## సమస్యలను పరిష్కరిస్తూ పాలనను ప్రజలకు చేరువచేసేందుకే 'ప్రజావాణి'

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ,జూన్ 24,( ప్రజా జ్యోతి ) : ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకే "ప్రజావాణి" కార్యక్రమం అని మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలం, మున్సిపల్ కార్యాలయాలలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొని మండల స్థాయి అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని హైదారాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. గతంలో ప్రజావాణి కార్యక్రమం వారంలో ఒకరోజు సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ..మిగతా 2లో

## ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి

**మండల,జిల్లా స్థాయిలో అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**వారంలో రెండుసార్లు ప్రజావాణి దరఖాస్తుల పై సమీక్ష,**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

10





## సమస్యలను పరిష్కరిస్తూ పాలనను ప్రజలకు చేరువచేసేందుకే 'ప్రజావాణి'

**మొదటి పేజీ తరువాయి...**

కార్యాలయంలో నిర్వహించేవారని ప్రజలు అక్కడివరకు వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశంతో ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండేలా మండల కార్యాలయంలోనే ప్రతీ సోమవారం మండల స్థాయి ఉన్నతాధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. అలాగే అధికారులు కూడా దరఖాస్తులు స్వీకరించిన వెంటనే వారి సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, చైర్మన్ తిరునగరు భార్గవ్, ప్రజావాణి ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపిడిఓలు ఎం.శేషగిరిశర్మ, శారద, తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి, సిడిపిఓ ఆర్.మమత, ఎంఎఓ గుర్రం సరిత,ఎంఈఓ బాలాజీనాయక్, ఎఈలు ఆదినారాయణ, మౌనిక, కిషన్లాల్, మండల ఉన్నత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జూన్ 24, ( ప్రజా జ్యోతి): రాష్ట్రంలో 16 జాతీయ రహదారుల మంజూరి ఆర్ఆర్ఆర్ నిర్మాణం,ఉప్పల్-ఘట్కేసర్ ఫ్లై ఓవర్ పనులు పూర్తి వంటి అంశాలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ తో సుదీర్ఘంగా చర్చించిన తెలంగాణ రోడ్ల భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నితిన్ గడ్కారీ కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్ల సానుకూలంగా స్పందించారు ప్రతి అంశాన్ని వారు తెలుసుకొని అందుకు సంబంధించిన జాతీయ రహదారుల మంజూరీలో నా నా వంతు సహాయం చేస్తానని హామీ ఇవ్వడమే కాకుండా ఉప్పల్ ఫ్లైఓవర్ పనుల కోసం కొత్త టెండర్ల పిలవాలని అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఢిల్లీ లో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ బిడ్డ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి అభినందలు తెలియజేశారు గత పదేండ్ల తెలంగాణ విధ్వాంసాన్ని సరిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది వారు కూడా సహృదయంతో రాష్ట్ర అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది ముఖ్యంగా జాతీయ రహదారుల మంజూరీలో తెలంగాణ రాష్ట్రానికి అగ్రస్థానం లభించేలా ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు నా సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందని కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్ చెప్పడం జరిగింది





# మండల స్థాయి ప్రజావాణికి అనూహ్య స్పందన

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమంలో మండల స్థాయి బృందాలు స్వీకరించడం జరిగింది. సోమవారం సాయంత్రం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజావాణిపై అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై అన్ని సోమవారాలు మండలాలలో ఇలాగే ప్రజావాణి కార్యక్రమం జరగాలని, ప్రత్యేకించి సమస్యల పరిష్కారం పైనే మండల స్థాయి బృందాలు దృష్టి సారించాలని ,ఏ ఒక్క దరఖాస్తు జిల్లా స్థాయికి నేరుగా రావద్దని, మండలానికి వస్తే సమస్య పరిష్కారం అవుతుంది అన్న నమ్మకం ప్రజల్లో కల్పించాలని, ఇందుకు మండల స్థాయి బృందాలు సక్రమంగా పనిచేయాలని అన్నారు .మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రజలను నేరుగా కలవడానికి ఒక మంచి వేదిక అని అన్నారు. దరఖాస్తులు తక్కువ వచ్చిన చోట విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు .సోమవారం ఉదయం ప్రజావాణి తర్వాత సాయంత్రం గ్రామపంచాయతీ కార్యదర్శులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించాలన్నారు. ఈ సోమవారం వచ్చిన ఫిర్యాదులన్నింటిని వారంలోపు అంటే శనివారంలోగా పరిష్కరించాలని, ఆన్లైన్లో సైతం వాటి పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చే అన్ని రకాల దరఖాస్తులను తీసుకోవాలని, గ్రామపంచాయతీల వారిగా ఆయా పథకాల కింద అర్హత ఉండే దరఖాస్తులను తీసుకొని ఒక రిజిస్టర్ను నిర్వహించి ఒక ఫైల్ ని ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి ఆయా పథకాల కింద లబ్ధిని ప్రకటించిన వెంటనే లబ్ధిదారుకు వస్తుందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని, మండల స్థాయిలో గ్రామాల వారిగా ప్రజావాణి దరఖాస్తులను నిర్వహించాలని చెప్పారు.ప్రజావాణి కార్యక్రమం పై గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు, అందరికీ అవగాహన కలిగే విధంగా ఆయా పథకాల కింద అన్ని శాఖలకు సంబంధించి తెలుగులో సర్కులర్లను జారీ చేస్తామని,





వారంలోపు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సర్క్యులర్లో గ్రామస్థాయిలో సిబ్బంది నిర్వహించే విధులు ,బాధ్యతలపై స్పష్టంగా తెలియజేయడం జరుగుతుందని,అలాగే జీవోలు, ఇతర సర్కులర్ ల తో పాటు, మీ సేవలో దరఖాస్తు చేసే వివిధ రకాల అంశాలను సైతం తెలుగులో గ్రామస్థాయి వరకు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, తద్వారా గ్రామస్థాయి యంత్రం గాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రజలకు అందాల్సిన సేవలు మండల స్థాయిలో అందాలన్నదే తమ అభిమతమని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా గ్రామస్థాయి సిబ్బందిని అన్ని విషయాల పట్ల అవగాహనతో పాటు, అన్ని పనులు నిర్వహించేందుకు సమాయత్తం చేయాలని, ప్రత్యేకించి గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ ,అంగన్వాడీ, ఆశ, హెడ్మాస్టర్, ఉపాధి హామీ, ఐకెపి గ్రామైక్య సంఘాలు, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య ,వ్యవసాయ వంటి ముఖ్యమైన ఏడు శాఖల సిబ్బంది ఒక బృందంలా ఏర్పడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ ఏడు మంది తోపాటు, గ్రామ స్థాయిలో పనిచేసే ఇతర సిబ్బందిని చైతన్యం చేసేందుకు మండల స్థాయి బృందాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం లేకుండా అమలు చేసేలా చూడాలని, ప్రత్యేకించి గ్రామస్థాయిలో తాగునీరు, పారిశుధ్యం, పాఠశాల విద్య, అంగన్వాడి వంటివి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగాలని, ఎక్కడైనా నిర్లక్ష్యం వహించిన లేదా రోజు వారి కార్యక్రమాల్లో అలసత్వం ప్రతిస్తే ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో గ్రామపంచాయతీ ద్వారా ధరణి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ధరణిపై పంచాయతీ కార్యదర్శిలకు అవగాహన కల్పించేందుకు భూముల సమస్యలకు సంబంధించిన అన్ని అంశాలపై తెలుగులో సర్కులర్ ను పంపిస్తామని ,ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పిస్తామని, ధరణిలో 34 మాడ్యూల్స్ ద్వారా రికార్డులను సరి చేసే అవకాశం ఇప్పుడు వచ్చినందున అన్ని అంశాలపై పూర్తిగా తెలుసుకొని ఉండాల్సిన అవసరం పంచాయతీ కార్యదర్శులపై ఉందని అన్నారు. ఆయా సమస్య ఆధారంగా మాడ్యూల్లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే విధంగా తెలిసి ఉండాలని అన్నారు. విద్యుత్ పై అనేక సమస్యలు తమ దృష్టికి వస్తున్నందున వారం రోజుల్లో విద్యుత్ కు సంబంధించిన లూజ్ వైర్లను, లో వోల్టేజ్, ట్రాన్స్ఫార్మర్ల సమస్యలు పరిష్కరించాలని ట్రాన్స్ కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు చేపట్టినచోట అడ్వాన్స్ ఇవ్వడం జరిగిందని, పది రోజుల్లో ఆ పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. గత వారం వచ్చిన ఫిర్యాదులను వచ్చేవారం ప్రజావాణిలో ముందుగా చర్చించి ఆ అనుభవం ఆధారంగా చర్యలు తీసుకోవాలని అన్నారు .పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలపై సైతం మండల స్థాయి బృందం స్పందించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు .అలాగే ప్రజావాణికి సంబంధించి అన్ని మండలాలలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేయాలని, ప్రజావాణి నిర్వహించే చోట హెల్ప్ డేస్కులను ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులకు దరఖాస్తులను రాసిచ్చేందుకు ప్రత్యేకంగా మనుషులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు .

ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర ,జెడ్పి సీఈవో జిల్లా స్థాయి ప్రజావాణి ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, నోడల్ అధికారి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ ,డిఈఓ,తదితరులు హాజరయ్యారు .

## హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ 7 కోట్లు మంజూరు



హుజూర్ నగర్ జూన్ 24 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. సోమవారం నీటిపారుదల, ఆహార,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ కోదాడ మున్సిపాలిటీ చైర్మన్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టణంలోని గోవిందపురం బ్రిడ్జికి రెండు కోట్ల రూపాయలు, ఎన్జీవోస్ కాలనీలో దోబి ఘాట్ కు రెండు కోట్లు ఎన్జీవో కాలనీ మెయిన్ రోడ్డు కు నలభై లక్షలు టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డుకు 40 లక్షలు ఎన్ఎస్పి క్యాంపు లింక్ రోడ్డుకు 40 లక్షలు ఈద్గా మహాప్రస్థానం హిందూ స్మశాన వాటికి 50 లక్షలు అదేవిధంగా 1 7 8 9 వార్డులలో స్మశాన వాటికలు అభివృద్ధికై 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి ఏం ఏ మరియు యు డి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**ఉద్యాన అధికారి ప్రవంతి**



తుంగతుర్తి జూన్ 24 (ప్రజా జ్యోతి): ఆయిల్ పామ్ పంట సాగుకు ఖర్చు తక్కువగా ఉంటుందని, దీంతో నిరంతర దిగుబడితో పాటు, రైతుల భావితరాలు కూడ లబ్ధి పొందే అవకాశం ఉందని ఉద్యాన అధికారి ప్రవంతి పేర్కొన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీమంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటను సోమవారం పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ యాదగిరి తో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రవంతి మాట్లాడుతూ...ఇతర పంటలతో పోల్చితే ఆయిల్‌పామ్ పంటకు తెగుళ్ళు, చీడపీడల బాధ చాలా తక్కువగా ఉంటుందన్నారు. రైతులు మూడేళ్లపాటు పంటను రక్షిస్తే, నాలుగవ సంవత్సరం నుండి 30 సంవత్సరాలు వారిని పోషిస్తుందన్నారు. మొదటి 3సంవత్సరాలు అంతర పంటలుగా మొక్కజొన్న, కంది, కూరగాయ పంటలు సాగు చేసుకోవచ్చని వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం డ్రిప్ కి, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100%, బీసీ సన్న, చిన్న కారు రైతులకు 90%, ఇతర కేటగిరి రైతులకు 80% రాయితీ ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వనున్నట్లు తెలిపారు.నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ వారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపనీ సూర్యాపేట జిల్లా మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రాచలం మరియు రైతులు రామ్మూర్తి పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ లో వ్యక్తి దారుణహత్య

నిడమనూరు, జూన్ 24(ప్రజాజ్యోతి):నాగార్జునసాగర్ హిల్ కాలనీకి చెందిన రెహమాన్ (35) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని మెయిన్ బజార్ లో పర్వతనేని నాగేశ్వరరావు అలియాస్ పెద్దబాబు నూతనంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల్లో భాగంగా హిల్ కాలనీకి చెందిన రెహమాన్ అనే వ్యక్తి ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్నాడు. గత రెండు రోజులుగా అదే షాపింగ్ కాంప్లెక్స్ లో శివ పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి సమయంలో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న రెహమాన్, పెయింటర్ గా పనిచేస్తున్న శివ అనే వ్యక్తి మధ్య గొడవ జరిగి శివ అనే వ్యక్తి రెహమాన్ ను హత్య చేసి శవాన్ని నూతన షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలోనే పూడ్చి రాత్రికి, రాత్రి పరారైనట్లు తెలిపారు.ఆదివారం ఉదయం షాపింగ్ కాంప్లెక్స్ లో రక్తపు మరకలు పడి ఉండడం శివ, రెహమాన్ కన్పించకపోవడంతో షాపింగ్ కాంప్లెక్స్ యజమాని పెద్దబాబు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరు వ్యక్తుల గురించి విచారించి ఇద్దరు వ్యక్తుల గురించి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం కాంప్లెక్స్ కు వచ్చిన వాచ్ మెన్ వాసన రావడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని బయటికి తీసి పోస్ట్ మార్టం నిమిత్తం స్థానిక కమలా నెహ్రూ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఘనంగా మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి జన్మదిన వేడుకలు

భువనగిరి,జూన్ 24 (ప్రజాజ్యోతి): పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవలు చేస్తున్న మాజీ కౌన్సిలర్,జిల్లా గ్రంథాలయం డైరెక్టర్,పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అర్బన్ కాలనీ యూత్ నాయకులు,అభిమానులు 1వ వార్డ్ లోని వార్డ్ లో ఉన్న,ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల లో,ఉన్న సుమారు 120,మంది స్కూల్ విద్యార్థుల కు నోట్ పుస్తకాలు, పలకలు పెన్స్,కంపాక్స్,పంపిణీ చేసి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలిశెట్టి ఫౌండేషన్ సభ్యులు మాట్లా డుతూ గత ఎన్నో సంవత్స రాలనుండి పేద ప్రజలకు విద్యార్థుల కు అండగా ఉంటూ ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం తపనపడే అనిల్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఇటువంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలనీ ఆకాంక్షించారు ఈ కార్య క్రమం లో స్కూల్ హెడ్ మాస్టర్,టీచర్స్ మరియు వార్డ్ నాయకులు పోలిశెట్టి సతీష్,కుమార్ పత్తి రమేష్ వస్తుపుల,అభినేయ ఎండీ గౌస్,సాయి,గణేష్ శ్రీను చిచ్చా మల్లేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మద్యానికి మంత్రినా విద్యాశాఖకు మంత్రి లేడా

**బీఎస్పీఅధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్**



నార్కట్ పల్లి జూన్ 24( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నారు కానీ, విద్యాశాఖకు మంత్రి లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుపల్లి శాంతి కుమార్ అన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని,కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రంగా విమర్శించింది. కానీ ఆరు నెలలు గడిచినా విద్యాశాఖకు మంత్రి లేకపోవడం దురదృష్టకరమన్నారు.పదేండ్లుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య పూర్తిగా ధ్వంసమైందని, 6000వేలు పైగా పాఠశాలలు మూతపడ్డయని స్వయంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి నాడు ప్రతి పక్షంగా విమర్శించినప్పటికి అధికారంలోకి వచ్చినక వాటి పై ఏనాడూ దృష్టి పెట్టలేదన్నారు. ఇప్పటి వరకు విద్య శాఖకు మంత్రిని కూడా నియమించకపోవడం అనేది విద్య వ్యవస్థ పట్ల ఉన్న డొల్లతనం స్పష్టం చేస్తుందన్నారు. విద్య శాఖ మంత్రి లేక ప్రైవేటు, కార్పొరేట్ విద్య సంస్థల శక్తులు ఇష్టానుసారంగా విద్యార్థుల నుంచి ఆర్థిక దోపిడీ చేస్తున్నారని ఇది ఇలాగే కొనసాగితే పేద, బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ఇప్పటికైనా విద్య శాఖకు మంత్రి నియమించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# టైక్వాండో ధృవపత్రాలను అందజేసిన భువనగిరి రూరల్ ఎస్సై వి,సంతోష్ కుమార్



భువనగిరి,జూన్ 24 (ప్రజాజ్యోతి): తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ,రాష్ట్ర వ్యాప్తంగా టై టైక్వాండో సమ్మర్ క్యాంపులను నిర్వహించడం జరిగింది అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానిక జీనియస్ హై స్కూల్ లో మరియు దేదీప్య స్కూల్లో టైక్వాండో సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరిగింది ఇందులో శిక్షణ పొందిన క్రీడాకారులకు,స్థానిక భువనగిరి రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ గారు క్రీడాకారులకు టైక్వాండో ధ్రువపత్రాలను అందజేశారు విద్యార్థులను ఉద్దేశించి చదువుతోపాటు క్రీడలు,కూడా అవసరమని టైక్వాండో క్రీడ నేర్చుకోవడం ద్వారా మంచి క్రమశిక్షణ తో పాటు శరీర దృఢత్వాని పొందవచ్చు టైక్వాండో క్రీడ విద్యార్థి దశ నుండి నేర్చు కోవడం ద్వారా చెడు ఆలోచ నలకు లోను కాకుండా ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచు కోవచ్చు అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ యాదాద్రి భువనగిరి డిస్ట్రిక్ట్ సెక్రటరీ కొండ్రెడ్డి శ్రీకాంత్ ట్రైనరంగ్ ఒరుగంటి రవికుమార్ మరియు తల్లిదండ్రులు రితేష్ వరప్రసాద్,నరేందర్,చిన్నం బాలేశ్వర్ వినోద్ కుమార్ మర్రి పాండు,వంగ సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**డిఆర్డిఏ పీడీ, మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి**
**మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలి..**
**కీలకంగా మారిన పంచాయతీ కార్యదర్శులు**

నిడమనూరు,జూన్ 24 (ప్రజాజ్యోతి) మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని డిఆర్డిఏ పీడీ, నిడమనూరు మండల స్పెషల్ ఆఫీసర్ నాగిరెడ్డి ప్రారంభించారు. డిఆర్డిఏ పీడీ,మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ నిడమనూరు మండల ప్రజావాణిలో సోమవారం 55 దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు .అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలల్లో భాగంగా ఏలాంటి సమస్యలు ఉన్నా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ నాగిరెడ్డి తెలిపారు .ఇప్పటికే రాష్ట్రంలో చాలావరకు భూ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని,వాటిని పరిష్కరించడం కోసం,పలు కార్యక్రమాలు నిర్వహించారు.అదేవిధంగా గ్రామాల్లో ధరణి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఎక్కడి భూ సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ముఖ్యంగా గ్రామాలు అభివృద్ధి జరగాలన్నారు. అదేవిధంగా గ్రామంలో పనిచేసే గ్రామ పంచాయతీ కార్యదర్శులదే ముఖ్య పాత్ర వహించాలన్నారు.గ్రామాల్లో ఆసరా పింఛన్, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని ఎలా పరిష్కారం చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని మండల అధికారుల దృష్టికి పంచాయతీ కార్యదర్శులు తీసుకురావాలని డిఆర్డిఏ పీడీ నాగిరెడ్డి గుర్తు చేశారు. ఈ ప్రజావాణిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలు పరిష్కరించే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతీ సోమవారం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ య్య,ఎంపీడీఓ గుర్రం వెంకటేశం, ఎంపీపీ బొల్లం జయమ్మ, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్ రెడ్డి, రాధాకృష్ణ, సాధినేని సంజీవ్ ,వివిధ శాఖల అధికారులు ఆర్ ఐ సునీత, శశికుమార్, వంశీకృష్ణ, ఎంఈవోబాలు నాయక్,ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు,పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

అడవిదేవులపల్లి(మిర్యాలగూడ ),జూన్ 24,(ప్రజాజ్యోతి): అడవిదేవులపల్లి మండలకేంద్రం లో రైతు వేదికలో సోమవారం ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు రెవిన్యూ కలెక్టర్ జే. శ్రీనివాస్ హాజరై దరఖాస్తుల స్వీకరణ, రిజిస్ట్రేషన్,ఆన్ లైన్ ప్రక్రియ పరిశీలన జరిపి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజావాణి దరఖాస్తులు ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మండల కేంద్రంలో స్వీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రజా వాణి కార్యక్రమానికి ఎమ్మెస్ ఓ పి.శ్రీకాంత్, తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో కరుణాకర్ రావు లు మాట్లాడుతూ ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో 232 దరఖాస్తులు రాగా అందులో 163




దరఖాస్తులు రెవెన్యూ శాఖకు చెందినవి, కాగా మిగిలిన 69 దరఖాస్తులు వివిధ శాఖలకు చెందినవి అని అట్టి దరఖాస్తులు పరిశీలన జరిపి తదుపరి చర్యలు ఈ వారంలో పరిష్కరించబడునని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల వైద్య అధికారులు ఎంపీఓ మోసిన్ ఆలీ,మండల అగ్రికల్చర్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం. ఈ. ఎఫ్. యాదాద్రి జిల్లా ఇన్చార్జిగా ఇంజ మహేష్ మాదిగ

రాజాపేట, జూన్ 24 (ప్రజా జ్యోతి): ఎం ఈ ఎఫ్, ( మాదిగ ఉద్యోగుల సమాఖ్య) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వ హించారు. ఈ కార్యవర్గ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎం. ఈ. ఎఫ్, ఇన్చార్జిగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ మాదిగని తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య, రాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్ ప్రసాద్ మాదిగ ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, రాష్ట్ర ఎం ఈ ఎఫ్ నాయకులకు గట్టు మల్లయ్య మాదిగ, యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ పి, ఎమ్మెస్ ఎఫ్ నాయకులకు ఇంజ మహేష్ మాదిగ ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.



# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస రావు**
**మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలి..**
**కీలకంగా మారిన పంచాయతీ కార్యదర్శులు**



నిడమనూరు,జూన్ 24 (ప్రజాజ్యోతి) మండలం లోని ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస రావు,డిఆర్డిఏ పీడీ,నిడమనూరు మండల స్పెషల్ ఆఫీసర్ నాగిరెడ్డి లు ప్రారంభించారు. అనంతరం మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస రావు మాట్లాడుతూ నిడమనూరు మండల ప్రజావాణిలో సోమవారం 55 దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు .అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలల్లో భాగంగా ఏలాంటి సమస్యలు ఉన్నా ప్రజావాణిలో



దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస రావు తెలిపారు .ఇప్పటికే రాష్ట్రంలో చాలావరకు భూ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని,వాటిని పరిష్కరించడం కోసం,పలు కార్యక్రమాలు నిర్వహించారు.అదేవిధంగా గ్రామాల్లో ధరణి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఎక్కడి భూ సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ముఖ్యంగా గ్రామాలు అభివృద్ధి జరగాలన్నారు. అదేవిధంగా గ్రామంలో పనిచేసే గ్రామ పంచాయతీ కార్యదర్శులదే ముఖ్య పాత్ర వహించాలన్నారు.గ్రామాల్లో ఆసరా పింఛన్, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని ఎలా పరిష్కరం చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని మండల అధికారుల దృష్టికి పంచాయతీ కార్యదర్శులు తీసుకురావాలని డిఆర్డిఏ పీడీ నాగిరెడ్డి గుర్తు చేశారు. ఈ ప్రజావాణిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలు పరిష్కరించే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతీ సోమవారం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ పీడీ,మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి, తహశీల్దార్ కృష్ణ య్య,ఎంపీడీఓ గుర్రం వెంకటేశం, ఎంపీపీ బొల్లం జయమ్మ, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్ రెడ్డి, రాధాకృష్ణ, సాధినేని సంజీవ్ ,వివిధ శాఖల అధికారులు ఆర్ ఐ సునితా, శశికుమార్, వంశీకృష్ణ, ఎంఈవోబాలు నాయక్,ఏఈలు, పంచాయతీ కార్యదర్శుల,తదితరులు,పాల్గొన్నారు.



## చెరువు మట్టిని కాపాడాలని కలెక్టర్కు వినతి పత్రం అందజేత

మునగాల జూన్ 24 (ప్రజా జ్యోతి): మునగాల మండలం తాడువాయి ఎర్ర చెరువు మట్టిని ఇటుక బట్టీలకు అక్రమంగా తరలిస్తున్నారని తాడువాయి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రాగిశెట్టి శ్రీనివాస్ మరియు కోట రమేషులు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి వారిపై వెంటనే చర్యలు తీసుకొని చెరువు మట్టిని కాపాడాలని కోరారు.

## ఈసీసీఈ పై మూడు రోజులపాటు అవగాహన సదస్సులు



కోదాడ టౌన్ జూన్ 24 ( ప్రజా జ్యోతి): నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రతిష్టంగా అమలుపరచుటకు కోదాడ ప్రాజెక్టు సిడిపిఓ పారిజాత ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ సృజన అంగన్వాడి టీచర్లకు ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్(ఈసీసీఈ)పై మూడు రోజులపాటు ట్రైనింగ్ ఇవ్వనున్నారు.మొదటి రోజులో భాగంగా బుధవారం కోదాడ ప్రాజెక్టు కార్యాలయం నందు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు పలు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ ట్రైనింగ్ లో పిల్లలకు అభివృద్ధి క్షేత్రాలు,అభ్యసన మూలాలపై అనగా పిల్లలకు ఆటపాటల ద్వారా,ప్రకృతి సందర్శన ద్వారా వస్తువులను చూపిస్తూ పిల్లల నైపుణ్యాలను ఎలా డెవలప్మెంట్ చేయవచ్చునో అనే అంశంపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ మంగ,రజిని,పోషణ అభియాన్ టీం పరిద్,అంగనవాడి టీచర్స్ పాల్గొన్నారు.

## తమ్మర దేవాలయం భూముల కౌలు వేలం పాట

కోదాడ టౌన్ జూన్ 24 (ప్రజా జ్యోతి): కోదాడ పరిధిలోని తమ్మర శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆలయ భూములు చైర్మన్, ఈవో గ్రామ ప్రజల సమక్షంలో దేవాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించారు. 15 ఎకరాలకు గాను వేలంపాట నిర్వహించగా అదే గ్రామానికి చెందిన సామినేని. వెంకటేశ్వర్లు మూడు ఎకరాలకు 1,32,000 కు మందలపు. రమేష్ 6 ఎకరాలకు 2,61,000 కు తూమాటి. రామయ్య రెండు ఎకరాలకు





10,1000కు షేక్.నాగుల్ మీరా ఒక ఎకరం ఒక గుంటకు 32 వేల రూపా యలకు సూరేపల్లి.వీరభద్రం రెండు ఎకరాల 39 గంటలకు గాను 1,22, 000 కు ఐదుగురు రైతులు సంవత్సర కాలానికి సాగు చేసుకునేందుకుగాను మొత్తం 6 లక్షల 48 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బత్తినేని .వేణు ముఖ్య కార్యా నిర్వహణ అధికారి చలపతి, ఇన్ స్పెక్టర్ రమేష్, మాజీ చైర్మన్ కనగాల. శ్రీధర్, బొల్లు. ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలురైతులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

కొండమల్లేపల్లి జూన్ 24 ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రామ్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సమావేశానికి మండలం లోని అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా నివేదికలతో హాజరు కావాల న్నారు. అలాగే మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, పత్రికా విలేకరులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.



# ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

### విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి




పెన్ పహాడ్ జూన్ 24(ప్రజా జ్యోతి): పెనపహాడ్ మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను మిగిలివున్న ఖలీలను స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.ఖాళీల వివరాలు :

6వ తరగతి : 30 ఖాళీలు
7వ తరగతి : 20 ఖాళీలు
8వ తరగతి : 15 ఖాళీలు
9వ తరగతి : 10 ఖాళీలు
10వ తరగతి :10 ఖాళీలు గలవు.

వీటిని స్పాట్ అడ్మిషన్స్ ద్వారా నింపడం జరుగుతుంది. ఆసక్తి గల విద్యార్థులు మీ యొక్క టిసి %డ% స్టడీ కండక్టు , ఆధార్ జిరాక్స్, 2 పాస్ ఫొటోస్ తీసుకొని పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ జి ప్రమీల ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో పరిమిత సీట్లు మాత్రమే ఉన్నందున పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులు వెంటనే సంప్రదించి ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు



## కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాను కార్మికులు జయప్రదం చేయండి

### జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర

మోతె జూన్ 24 (ప్రజాజ్యోతి): ఈనెల 26న సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల సిబ్బంది ధర్నాను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా (సిఐటియు) ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర అన్నారు. ఈ సందర్భంగా చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ... పంచాయతీ ఉద్యోగ కార్మికులను ఇబ్బందులు పడుతున్నారు ట్రాక్టర్ నిర్వహణలో ఎలక్ట్రిషన్ నిర్వహణలో అనేక మరణాలు జరుగుతున్నాయి ఇప్పటివరకు రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఐదు నుంచి ఆరు నెలలు కొన్ని జిల్లాలలో ఎనిమిది నుండి పది నెలల పెండింగ్ వేతనాలు ఉన్నాయి వేతనాలు లేక పంచాయతీ ఉద్యోగుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలు అమలు చేయాలని. జీవో నెంబర్ 51ని సవరించాలని .మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని. కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని. కనీస వేతనాలు అమలు చేయాలని .ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లింపులు చేయాలని. పంచాయతీ ఉద్యోగులు అందరికీ ఐదు లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని దహన ఖర్చులకు పదివేల నుండి 20వేల రూపాయలకు పెంచాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు జరుగుతున్నాయి అందుకు సూర్యాపేట జిల్లాలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ఈనెల 26న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు హాజరై విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాము కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్వర్లు మరియు గ్రామపంచాయతీ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓనమాలు నేర్పే తొలిగురువు అంగన్వాడి టీచరే -ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, జూన్ 24,( ప్రజా జ్యోతి ): ప్రస్తుత కాలంలో ప్రతి చిన్నారికి ఓనమాలు నేర్పే తొలి గురువు అంగన్వాడి టీచరే అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి2 భవనాన్ని ప్రారంభించారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు, పౌష్టిక ఆహారమంద చేయడంలో కూడా ముందుంటాయన్నారు. చిన్నారులకేకాకుండా గర్భిణీలు,బాలింతలు, మహిళలకు పోషకాహార పదార్థాలు అందజేస్తూ మంచి ఆరోగ్య తెలంగాణను నిర్మించేందుకు అంగన్వాడీ కేంద్రాలు తోడ్పడుతున్నాయని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు,ఆయాలు బాధ్యతగా మెలుగుతూ చిన్నారులకు ఆరోగ్యం అందించడమే కాకుండా బడిబాట పట్టేలా ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్

నడిగూడెం, జూన్ 24 ,ప్రజా జ్యోతి: సేంద్రియ ఉత్పత్తులకు ప్రస్తుత మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు ఏలేటి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని సిరిపురం రైతు వేదికలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో పొదుపు సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేయాలని, కుటుంబ ఆరోగ్యంకోసం చేస్తూ, అదనంగా సేంద్రియ వ్యవసాయం చేస్తే పండే పంటను బయట విక్రయించుకోవచ్చన్నారు. దీంతో అధిక ఆదాయం పొందుతూ స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వల్లాపురం కు చెందిన సేంద్రియ రైతు వెంకటేశ్వర్లు పంటలలో ఆశించే చీడ, పీడల నివారణకు సహజ సిదంగా తయారు చేసే కాషాయల తయారీపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో శిక్షణ కో ఆర్డినేటర్ గోపి, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## నేడు దేవరకొండలో రైతు నేస్తం కార్యక్రమం

### రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కొండమల్లేపల్లి జూన్ 24 ప్రజా జ్యోతి: రైతులు అందరు దేవరకొండ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంతర్జాలం వేదికంగా మాట్లాడతారని, ఇప్పటివరకు వేసిన పంటలపై అవగాహన సదస్సు ఉంటుంది కావున ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని మంగళవారం ఉదయం 8:30 గంటలకు కొండభీమనపల్లి వద్ద వున్న రైతు వేదిక దేవరకొండలో హాజరు కాగలరని వారు తెలిపారు.

## సీఎం రేవంత్, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం

సంస్థాన్ నారాయణపురం, జూన్ 24, (ప్రజాజ్యోతి): రైతులకు 2 లక్షల రుణమాఫీని ఒకేసారి మాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ల చిత్రపటాలకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెండు లక్షల వరకు రైతుల రుణాన్ని మాఫీ చేయడానికి కార్యచరణ చేపట్టిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. దేశ చరిత్రలోనే రెండు లక్షల రుణమాఫీని ఒకేసారి ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వము చేయలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాఫీ చేస్తుందని కొనియాడారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కి గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్య భీమా వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల



కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏపూరి సతీష్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల్ల బాలకృష్ణ, నాయకులు ఉప్పల లింగస్వామి, ఎంపి అక్బర్ అలీ, కొండేటి నరసింహ, ముద్దంగుల నరసింహ, జక్కిడి చంద్రారెడ్డి, రతిపల్లి యాదయ్య, చిలుకూరి శ్రీనివాస్, ఎండి నయీమ్ షరీఫ్, నోముల మాధవరెడ్డి, అందే యాదయ్య, పాలకూర స్వామి, ముత్యాల విజయ్ కుమార్, గునుగంటి రాజు, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించాలి

### కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల జూన్ 24 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలో నాగార్జున, మహా లక్ష్మి, శ్రీ బాలాజీ రైస్ మిల్లులు తనిఖీ చేసిన కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ రికార్డులను పరిశీలించి మిల్లర్ల ను త్వరితగతిన సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించాలని ఆదేశించారు. ఆయన వెంట వెంట తహసిల్దార్ వి. అంజనేయులు, గిర్దావర్ రామారావు లు ఉన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగూడూరు జూన్ 24 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండల కేంద్రంలో రఘురామ ఫంక్షన్ హాల్ లో ధర్మారం గ్రామానికి చెందిన లాదినేని జగన్ పల్లవి ల కుమార్తె శరణ్య నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలెంల సైదులు , బాలెంల విద్యాసాగర్, ,బాలెంల మహేందర్, పూలపల్లి రాజశేఖర్ రెడ్డి,మేకల పవన్, బాలెంల జీవన్, బాలెంల మధుకర్, పయ్యావుల సాయి కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ గోడలు లేని బ్రిడ్జిలు భయాందోళనలు ప్రయాణికులు

పెన్ పహాడ్ జూన్ 24(ప్రజా జ్యోతి): మండల పరిదిలోని ధూపహాడ్ గ్రామములో అశోక్ నగర్ నందు నిర్మించిన రక్షణ గోడలు లేని బ్రిడ్జి పురాతనలో వేసిన సీసీ రోడ్డు కుంగి లోతైన గుంతగా ఏర్పడినది బ్రిడ్జికి అతి సమీపంలో ఉన్న లోతైన గుంతలు ఉండటంతో వాటిని గమనించక సైకిల్ మోటార్లపై



వెళుతున్న వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు.ఎన్ఎస్పి లిఫ్ట్ కెనాల్ పై నిర్మించన పాత బ్రిడ్జి గోడలు ఏర్పాటు చేసి, కుంగిపోయిన పాత సిసి రోడ్డును వెంటనే మరమ్మతులు చేయించాలని బ్రిడ్జి గోడల నిర్మాణం కోసం నిధులు మంజూరు చెయ్యాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఉర్సు ఉత్సవం

భూదాన్ పోచంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామంలో ఉర్సు ఉత్సావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ, ఇబ్రహీం, అక్బర్, అసగర్, రహీం, షరీఫ్ దర్గా కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఉర్సు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం ప్రత్యేక ఫాతెహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొంగిడి వెంకటరెడ్డి, నాంపల్లి రాంరెడ్డి, మునుకుంట్ల నరేష్, తాశ్వన్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తులలో ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి

**అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి**

**ప్రజావాణిలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు కౌన్సిలర్ ఇలియాస్ వినతి**



మిర్యాలగూడ,జూన్ 24, ( ప్రజా జ్యోతి ) : ప్రజాపాలన దరఖాస్తులలో ఎడిట్ ఆప్షన్ ఇచ్చి, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలంటూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కౌన్సిలర్ ఇలియాస్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పథకాల లబ్ధిదారుల కోసం ప్రజా పాలన ద్వారా కొత్త దరఖాస్తులను స్వీకరించిన సమయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ల చేసిన తప్పుల వలన నిరుపేద లబ్ధిదారులకు గృహజ్యోతి, చేయూత, మహాలక్ష్మి పథకాలు అందడం లేదని అన్నారు. ప్రజా పాలన ఆన్లైన్ దరఖాస్తులలో ఎడిట్ ఆప్షన్ ఇచ్చి దొర్లిన తప్పులను సరిచేయాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ కువిన్నవించుకున్నట్లు తెలిపారు.మహాలక్ష్మి పథకం, రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, పెన్షన్లు పెంచి పాత బకాయిలతో పెన్షన్ దారులకు అందజేయాలని ఆయన కోరారు.

# నిధుల కొరతతో ఆటంకంగా మారిన పంచాయితీ పాలన



పెన్ పహాడ్ జూన్ 24(ప్రజా జ్యోతి): గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. అభివృద్ధి పనులు,మరమ్మతులకు ఆటంకంగా మారుతుంది. సర్పంచుల పదవీకాలం ముగిసి ఐదు నెలలు అవుతోంది. అప్పటినుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. సర్పంచ్ ల పదవులు ముగిసేనాటికి ఖాతాల్లో సున్నా నిలువలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు రాకపోగా, ఎప్పుడు వస్తాయో స్పష్టత లేకపోవడంతో పాలనకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతోంది.. నిధుల లేమితో సర్దుబాటుతో కాలం వెళ్లదీస్తున్నట్లు కార్యదర్శులు చెపుతున్నారు. వానాకాలం ప్రారంభం దృశ్య పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని జిల్లా అధికారులు ఆదేశిస్తున్నారు. దీంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి.

**ఆదాయం అంతంత మాత్రమే**

ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి చాలా పంచాయితీలకు ఆదాయం అంతంత మాత్రమే. వచ్చిన కొద్దిపాటి నిధులతో కార్మికుల వేతనాలు. నిర్వహణ పనులు చేపడుతున్నారు.చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. కొందరు పెట్రోల్ బంకుల్లో అరువుపై డీజిల్ పోయించుకుని ట్రాక్టర్లు నడుపుతున్నారు.నిధుల లేమితో చెల్లింపుల్లో జాప్యం కారణంగా వాటిని నడపలేక పోతున్నారు. ప్రత్యేక అధికారుల పాత్ర నామ మాత్రమే అనే విమర్శలు ఉన్నాయి. పల్లె ప్రగతి పనులు చేపట్టాలంటే నిరంతరం నిధులు విడుదలయితేనే సాధ్యమవుతుంది నెలవారి పారిశుధ్య చెల్లింపులు లేక చాలా చోట్ల వారు పనులు మానుకుంటున్నారు. రక్షిత మంచినీటి పథకాలు. వీధి దీపాలు.ట్రాక్టర్ల వాయిదాలు. విద్యుత్ బిల్లులు. ఇలా కొన్ని నెల నెల కచ్చితంగా చెల్లించాల్సిందే. పెద్ద పంచాయితీల్లో పన్నుల వసూళ్లతో నెట్టుకొస్తున్నారు. చిన్న పంచాయతీల్లో ఆదాయ వనరులు కొరవడిక్కట్లు ఎదురవుతున్నాయి. పంచాయతీల్లో నిధుల కొరత విషయాన్ని రాష్ట్ర ఉన్నంత అధికారులకు నివేదించినట్లు పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు త్వరలో.వచ్చే వీలుందన్నారు. 2024–2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని కార్యదర్శులను ఆదేశించినట్లు వివరించినారు. ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ భూములు కాపాడాలని తాసిల్దార్‌కు వినతి

**సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ**



మునగాల జూన్ 24 (ప్రజా జ్యోతి): మునగాల మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే కార్యక్రమం సందర్భంగా మండలంలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ మండలంలోని కొన్ని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ వి. ఆంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న వివిధ దేవాలయాల భూములు ,వర్క్ బోర్డ్ భూములు, చెరువు శిఖాలు, గ్రామ కంఠంలోని భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములపై సర్వే చేయించి హద్దురాళ్ళను ఏర్పాటు చేసి ఆయా భూముల వద్ద సర్వే నెంబర్లు విస్తీర్ణంతో సహా సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ,ఆయా గ్రామపంచాయతీలలో దేవాలయాల వద్ద వివరాలను బహిరంగపరిచి అలాంటి భూములు అన్యాక్రాంతం కాకుండా, అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకోకుండా కాపాడి ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి, అదేవిధంగా ఆయా గ్రామాలలో ప్రభుత్వ భవనాలు నిర్మించుకునేందుకు వీలుగా ఆ భూములను వాడి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తాసిల్దార్ను కోరినట్లు ఆయన తెలిపారు.

# గ్రామస్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారం

**ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి మండల ప్రజావాణి**

**జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



నాంపల్లి,జూన్,24(ప్రజా జ్యోతి):ప్రజా సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో మండల ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు జిల్లా స్థాయికి రాకుండా మండల , గ్రామస్థాయిలోనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం మీ ముందుకు ప్రజావాణి కార్యక్రమం తీసుకొచ్చిందని తెలిపారు.ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల సమస్యలు 15 రోజులలో పరిష్కారం అవుతాయని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండలంలో గత రెండు, మూడు సంవత్సరాల నుంచి ధరణి సమస్యలు పెండింగ్లో ఉన్నట్లు పలువురు కలెక్టర్ అడుగగా, అట్టి సమస్యలు ప్రజావాణి కార్యక్రమాల ద్వారా తప్పకుండా సమస్యలు నెరవేరుతాయని, ప్రభుత్వ పాఠశాలలో ధరణి సమస్యలు అట్టి భూమి ప్రభుత్వ, ప్రైవేట్ కు చెందిన భూములను ఎంక్వయిరీ చేపట్టి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మండల ప్రజావాణి కార్యక్రమంలో చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మండల ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి, మండల పరిషత్ అధికారి స్వర్ణకుమారి, తాసిల్దార్ దేవ సింగ్, ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి వెంటనే రుణమాఫీ చేయాలి

**సబ్సిడీకి ఎరువులు,విత్తనాలు,పురుగుల మందులు ఇవ్వాలి.**

**రైతు బంధు రైతుల అకౌంట్ ల లో వెంటనే జమ చేయాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాజ్యోతి):కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు రైతుల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీని వెంటనే నిలబెట్టుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట్ నరసింహ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిఆరు నెలలు అవుతున్నప్పటికీ ఇచ్చిన హామీల అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఖరీఫ్ లో రైతాంగానికి కావలసిన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులుసబ్సిడీ ధరకురైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతాంగం పెట్టుబడికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలోరైతుబంధు జమ చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు,కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## పోలీస్ గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**

**బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి**

నల్లగొండ జూన్ 24, ( ప్రజా జ్యోతి): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 80 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## సూర్యాపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్

**శాంతిభద్రత రక్షణ,పౌరుల రక్షణ లక్ష్యం**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రత రక్షణ,పౌరుల రక్షణకు జిల్లా పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తుంది అని తెలిపినారు.జిల్లా లో నేరాల తీరుతెన్నులు,సమస్యలపై ఎక్కువగా దృష్టి పెట్టి వాటి నివారణకు కృషి చేస్తాం అన్నారు.జిల్లా లో నేరాల రకాలు,పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచుతాం,పెట్రోలింగ్ పటిష్టంగా చేస్తాం,ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీసింగ్ నిర్వహిస్తాం అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ,మహిళల రక్షణ,అక్రమ కార్యకలాపాల నివారణ,డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తాము అని అన్నారు.జాతీయ రహదారి ఎక్కువగా ఉన్నది ప్రమాదాలు జరగకుండా పని చేస్తాం అన్నారు.యువత నేరాలకు పాల్పడకుండా అవగాహన కల్పిస్తాం అన్నారు.అనంతరం అదనపు ఎస్పి నాగేశ్వరరావు తో కలిసి జిల్లాలో ఉన్న డి.ఎస్.పి లు,సి ఐ లు,ఎస్ ఐ లతో సమావేశం నిర్వహించారు.ప్రజలకు పోలీసు సేవలు అందించడంలో పలు ఆదేశాలు ఇచ్చారు.సిబ్బంది అందరూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి, విజువల్ పోలీసింగ్,స్నేహపూర్వక నిర్వహించాలి. పిర్యాదుదారులకు, బాధితుల బరోసా కల్పించాలి అన్నారు.రౌడీ,సస్పెక్ట్ షీట్స్ ఉన్న వారి కదలికలు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలి.పెట్రోలింగ్ పకడ్బందీగా చేయాలనీ ఆదేశించారు,సూర్యాపేట జిల్లా ఆంధ్రా రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా, ముఖ ద్వారంగా ఉన్నందున నిఘా కట్టుదిట్టంగా ఉండాలి అని అక్రమ రావణా,అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పని చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి,యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా ఫోకస్ పెట్టాలి,గంజాయి వినియోగం, సరఫరా లేకుండా క్షేత్ర స్థాయిలో నిర్మూలించాలని సూచించారు.రాత్రి వేళ రోడ్లపై ఆకతాయిలను, అనవసరంగా తిరిగే వారిని అదుపు చేయాలి.రాత్రి సమయంలో షాప్స్,వ్యాపారాల నిర్వహణకు సమయపాలన పాటించెలా ప్రణాళిక అమలుచేయాలని అన్నారు.





## 100 పడకల ఆసుపత్రి,డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కి వినతి

నాంపల్లి,జూన్ ,24(ప్రజాజ్యోతి):మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామస్థాయిలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ధర్మ సమాజం పార్టీ కమిటీ సభ్యులు పలు సమస్యలతో కూడిన మండలంలో పేద ప్రజలకు సరైన వైద్య సదుపాయం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులకు డిగ్రీ కళాశాల లేక మధ్యలోనే విద్యను ఆపేస్తున్నారని కలెక్టర్ కి వివరిస్తూ, 100 పడకల ప్రభుత్వాసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల కన్వీనర్ సుధాకర్ మహారాజ్, మండల నాయకులు చిరంజీవి మహరాజ్, గిరి రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**పులిజాల వెంకటేశ్వరరావు**

నల్లగొండ జోన్ 24, (ప్రజా జ్యోతి): శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు పులిజాల వెంకటేశ్వరరావు ధర్మపత్ని నాగశ్రీ పెళ్లిరోజు సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ చైర్మన్ సిరి ప్రగడ శ్రీనివాస శర్మ చేతుల మీదుగా స్థానిక చేపూరు గ్రామం గుర్రంపోడు మండలం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది చేపూరు గ్రామ మహిళలు వెంకటేశ్వరరావు నాగశ్రీ మేడం కి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క చీరల పంపిణీ



కార్యక్రమం చేసిన వారిలో మేడిశెట్టి రమేష్ మేడిశెట్టి రజినీకాంత్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వివాహిత అదృశ్యం



నిడమనూరు,జూన్ 22 (ప్రజా జ్యోతి): వివాహిత అదృశ్యమైన సంఘటన నిడమనూరు మండలకేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం 19ఏళ్ల క్రితం హైదరాబాద్ లోని రామంతాపురం మర్రి రవి రాజు కు వివాహిత మర్రి భగవతి భర్త రవి రాజు(37) ఇచ్చి వివాహం జరిపించారు. జూన్ 19న భార్యాభర్తలు గొడవపడి నిడమనురులో నివసిస్తున్న వివాహిత తండ్రి గాజుల చంద్రమౌళి ఇంటికి వచ్చింది. అప్పటి నుంచి ఇక్కడే ఉంటూ జూన్ 21తారీఖున రాత్రి 8:30 గంటల సమయంలో స్నానం చేసి వస్తానని చెప్పి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల వద్ద తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. గతంలో కూడా హైదరాబాదులో ఒకసారి అలాగే తప్పిపోయి ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొరికింది. సోమవారం సాయంత్రం వివాహిత తండ్రి గాజుల చంద్రమౌళి నిడమనూరు పోలీసులు స్టేషన్ లో ఫిర్యాదు మేరకు ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భూ తగాదాలతో వ్యక్తిని హత్య చేసేందుకు కుట్ర



నాంపల్లి,జూన్,22 (ప్రజా జ్యోతి): మండలంలోని కేతేపల్లి గ్రామంలో భూమి తగాదాలు ఉన్నాయని తరచూ చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వడ్లకొండ సత్తయ్య, నరసింహులు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అదే గ్రామానికి చెందిన వడ్లకొండ యాదయ్య తో కలిసి గ్రామ పెద్దలు సమక్షంలో వారి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు భూమిని కొలుస్తూ ఆ సమయంలో గొడ్డలిని, మధ్యాహ్నం భోజనం బాక్స్ ను సరిహద్దు రేఖ వద్ద ఉంచారు .పని పూర్తి అయిన తర్వాత అతను సరిహద్దు రేఖకు తిరిగి వచ్చాడు. అతని గొడ్డలి కనిపించకుండా పోయిందని అతను తెలిపాడు తను సోదరుడు రామచంద్ర మాత్రమే అక్కడికి వెళ్ళాడు. అతనిపై అనుమానంతో వ్యవసాయ భూమి వద్ద ఉన్న తన సోదరుడు రామచంద్రం గుడిసెకు వెళ్ళాడని అతని గొడ్డలి హ్యాండిల్ మాత్రం దొరికిందన్నారు. తర్వాత సాయంత్రం వేళలో పశువులతో సహా ఇంటి వైపు వెళ్తుండగా మార్గమధ్యలో పసునూరు రాజారెడ్డి వ్యవసాయ భూమి సమీపంలోని కేతపల్లి గ్రామ శివారుకు చేరుకోగా ఈ క్రమంలో భూవివాదాల విషయంలో పూర్వ వైరాన్ని మనసులో పెట్టుకొని సోదరుడు రామచంద్రం వెనుక వైపు నుండి చంపాలన ఉద్దేశంతో అతనిపై గుడ్డలతో దాడి చేశాడు ఫలితంగా అతని ఎడమ భుజానికి రక్త గాయం అయింది అనంతరం రామచంద్రం సంఘటన స్థలం నుంచి తప్పించుకోగా చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్త్రికి వెళ్ళగా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు చివరికి భూతగాదాల కారణంగా తనను హత్య చేసేందుకు ప్రయత్నించిన వడ్లకొండ రామచంద్రంపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. కోట్ల కొండ సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై బి.లచ్చిరెడ్డి తెలిపారు.

# వీధి వ్యాపారులకు జరిమానాలు




హాలియా,జూన్24(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని సాగర్ రోడ్డులో వీధి వ్యాపారులు మాచర్ల నల్లగొండ జాతీయ రహదారిని ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు కొరడా ఝులిపించారు.సోమవారం సాగర్ రోడ్ లో చిరు వ్యాపారం చేస్తున్న కొందరు వ్యాపారులు రహదారిని ఆక్రమించుకొని వ్యాపారం కొనసాగిస్తున్నారు.రహదారిని ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు రూ 2000 లు జరిమానా విధించారు. నిబంధనలకు విరుద్ధంగా రహదారిని ఆక్రమించి వ్యాపారం చేసే వ్యాపారస్తులకు జరిమానాలు విధిస్తామని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ,హాలియా ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు.

# ప్రజావాణి సమస్యలు వారం రోజుల్లో పరిష్కరించాలి

## ప్రజావాణి ఫిర్యాదులకు పరిష్కార ముగింపు కావాలి

## కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

## ధరణి ధరఖాస్థులు సైతం పంచాయతీ కార్యదర్శి చూడాలి




నల్లగొండ జూన్ 24, (ప్రజా జ్యోతి): సోమవారం నాంపల్లి మండల ప్రజావానికి హాజరైన జిల్లా కలెక్టర్ ప్రజావాణిపై మండల స్థాయి అధికారులు,గ్రామ స్థాయి సిబ్బందికి సూచనలు ప్రజావాణి సమస్యలు వారం రోజుల్లో పరిష్కరించాలి ప్రతి పిర్యాదు క్షున్నంగా చదవాలి రూల్ తెలిసి ఉండాలి పరిష్కరించేవి వెంటనే పరిష్కరించాలి.కానివి స్పష్టంగా పిర్యాదుదారుకు చెప్పాలి తిరస్కరించిన వాటికి స్పష్టమైన కారణం ఉండాలి ఏ సమస్య అయిన మండల,గ్రామ స్థాయిలో పరిష్కారం కావాలి పనులు ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలిగ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామం మొత్తానికి నాయకత్వం వహించాలి రెగ్యులర్ శానిటేషన్, తాగునీరు, విద్య,వైద్యం,వ్యవసాయం అన్ని జరగాలి ప్రజాపాలన కింద ఇదివరకే మొదలుపెట్టిన 4 పథకాలకు 2 వ ప్రాధాన్యత ఇవ్వాలి ధరణి ధరఖాస్థులు సైతం పంచాయతీ కార్యదర్శి చూడాలి తెలంగాణలో భూమి భరోసా,బలం,పరువు ధరణి దరఖాస్తులు జాగ్రత్తగా పరిశీలించాలి గ్రామ పంచాయతీ మినీ కలెక్టరేట్ కావాలి పంచాటి టీమ్ గ్రామ పంచాయతీ విషయాలపై పట్టు కలిగి ఉండాలి రాబోయే రోజుల్లో ఉపాధి హామీ,ఐ కె పి,విద్య,ఆరోగ్యం,వ్యవసాయం,పశు సంరక్షణ ను అనుసంధానిస్తాం ప్రభుత్వ ఉద్యోగులు విధులకు గైర్హాజరైతే సస్పెండ్ చేస్తాం ప్రజలకోసం పని చేయండి. టీమ్ వర్క్ చేయండి సమస్యలకు భయపడవద్దు. మండల టీమ్ అన్ని దరఖాస్తులు తీసుకోవాలి. ప్రజాప్రతినిధులు,ప్రజాసంఘాలు,మీడియా అందరిని కలుపుకు వెళ్ళండి బాధ్యతతో ,అంకితభావంతో పని చేయండి. మండల స్థాయిలో పరిష్కారం కానివి తనవద్దకు రావాలిప్రజావాని ఫిర్యాదుల పై ఎక్కువదృష్టి పెడతాం. క్రమ పద్ధతిలో పని చేయండి పనిని సులభతరం చేసుకోండి ప్రజలకు మేలు చేయడమే లక్ష్యం చండూరు ఆర్ డి ఓ సుబ్రహ్మణ్యం,మండల ప్రత్యేకాధికారి ,సర్వే ల్యాండ్ రికార్డుల ఏ డి శ్రీనివాస్,ఎంపిపి శ్వేతా రెడ్డి,ఎంపిడివో మేరీ స్వర్ణ కుమారి,తహసీల్దార్ దేవాసింగ్ తదితరులు హాజరయ్యారు.



# మండల స్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు

కొండమల్లేపల్లి, జూన్ 24,ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ద్వారక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు పరిశీలించి పలు సూచనలు చేసి మాట్లాడారు. మండలంలోని26 గ్రామ పంచాయతీలకు సంబంధించి లబ్దిదారులు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా సంబంధిత అధికారులకు అందజేశారు.ఈరోజు జరిగిన ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 51దరఖాస్తులు వచ్చినట్లు అందులో రెవెన్యూ విభాగానికి 23 దరఖాస్తులు, ఎంపీడీవో కార్యాలయానికి 26 దరఖాస్తులు ఐసిడిఎస్ వారికి 01 దరఖాస్తు మరియు ఆర్ అండ్ బి శాఖకు 01 దరఖాస్తులు వచ్చినట్లు ప్రత్యేక అధికారి ద్వారక్ తెలిపారు. అయితే ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల లబ్ధిదారుల సమస్యలకు 15 రోజులలో పరిష్కారం చూపాలని మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయిలో జరిగే ప్రజావాణికి పంపించాలని అధికారులకు కలెక్టర్ సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోసంబంధిత శాఖల అధికారులు ఎంపీడీవో పి రామ్ రెడ్డి, తహసిల్దార్ అనురాధ, ఎంపీఓ సి జె నరసింహారావు, పిహెచ్సి డాక్టర్ ఉషారాణి, ఏపిఎం బొడ్డు శ్రీనివాస్, సిడిపివో ఉదయశ్రీ సరళ సూపర్వైజర్లు తిప్పర్తి రాధా పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్ గంగిడి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా సత్యం గౌడ్ జన్మదిన వేడుకలు

## త్వరలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమం

సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాజ్యోతి):సూర్యాపేట రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారం అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ జలగం సత్యం గౌడ్ ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని కూడ కూడ గ్రామ శివారు లో ఆలేటి ఆటం వరల్డ్ లో అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్థానిక శ్రీ వేంకటేశ్వర కళాశాల ఎదురుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంత%శీ%గి వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ,ఏజెంట్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతోపాటు త్వరలోనే జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. తమ యూనియన్ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారుడు దేవత కిషన్నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎల్గురి రమా కిరణ్ గౌడ్, అమరవాది శ్రవణ్,సభ్యులు ఆకుల మారయ్య, అయిత గాని మల్లయ్య గౌడ్, గిరీశం బానోత్ జానీ నాయక్, బొమ్మగాని వెంకన్న గౌడ్, ఖమ్మం పాటి అంజయ్య ,పెగ్గేపురం నరసయ్య ,సారగండ్ల కోటేశు, కిషోర్, రాపర్తి సురేష్ గౌడ్, పటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎన్ఎస్‌యుఐ బలోపేతంతో పాటు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**

**ఎన్ ఎస్ యు ఐ పట్టణ నూతన కమిటీ ఎన్నిక**



నల్గొండ జూన్ 24, (ప్రజా జ్యోతి): నల్లగొండ విద్యార్థులు ఎన్ఎస్‌యుఐ బలోపేతంతో పాటు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎన్ ఎస్ యు ఐ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ విద్యార్థుల రాజకీయాలకు తొలిమెట్టని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్ యుఐలో పనిచేసే విద్యార్థులు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘంలో క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో మంచి అవకాశం వస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ఎన్ఎస్ యుఐ విద్యార్థుల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ పట్టణ నూతన కమిటీని ప్రకటించి వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఎన్ఎస్ యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సాయితేజ్, జిల్లా కార్యదర్శి బైరు ప్రసాద్ , నియోజకవర్గ అధ్యక్షుడు మనిమద్దె సాయిరాం, పట్టణ అధ్యక్షుడు కొండా శరత్, జి సాయి తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ యుఐ నల్గొండ పట్టణ నూతన కమిటీని సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. నూతనంగా ఎన్నికైన వారికి నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి నియామక పత్రాలను అందజేసి అభినందించారు. ఎన్ఎస్ యుఐ పట్టణ ఉపాధ్యక్షులుగా పి. గురువేందర్, ఎస్.కె అనీఫ్, ప్రధాన కార్యదర్శిగా కే శ్రీకాంత్, సిహెచ్ సంకీర్త్ రెడ్డి, ఆర్, మణికంఠ, కార్యదర్శులుగా సిహెచ్ మీ, వి.వరుణ్ తేజ్, సిహెచ్.సునీల్, కోఆర్డినేటర్లుగా ఎన్.నిఖిల్, వి.సతీష్ లను నియమించారు.

# ఉచితం తెచ్చిన పాపం ప్రయాణికులకు శాపం

**ఒకప్పుడు ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులే నిధులు**

**ఇప్పుడు ప్రయాణికులకే హెచ్చరికలు**

**ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు వార్నింగులు**

**సరైన పద్ధతి కాదంటున్న ప్రయాణికులు**



నాగారం జూన్ 24 ప్రజా జ్యోతి. ఆర్టీసీ ఆ పేరు వినగానే ప్రతి ఒక్కరికి తెలుస్తుంది మనలను గమ్య స్థానాలను చేర్చి బస్ అని పేద ధనిక తేడా లేకుండా సమానంగా ప్రయాణించడంలో ఆర్టీసీ సాటిలేదనేవారు .ఒకప్పుడు దశాబ్ది కాలం నుండి ఆర్టీసీ బస్సులు ప్రయాణికులకు ఎనలేని సేవలు చేశాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు ప్రజలు కూడా వారి ప్రయాణాన్ని ఆర్టీసీ బస్సుల్లోసుఖముగా చేసేవారు ఇప్పుడు ఉచితం తెచ్చిన పాపం ప్రజలకు శాపంగా మారింది ఆర్టీసీ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు బస్సులో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు ప్రత్యేకంగా మగ ప్రయాణికులకు కలవరం పెడుతున్నాయి మహిళలకు ఉచిత ప్రయాణంతో ఒకపక్క బస్సులన్నీ రద్దీగా ఉంటున్నాయి మరి మగ వాళ్లప్రయాణం చేసే సందర్భంలో కొన్నిచోట్ల డ్రైవర్లు కండక్టర్లు దురుసుగా ప్రవర్తించడంతో పాటు కొన్ని స్టాపుల్లో ఆడినరీ బస్సులు కూడా ఆపకుండా వెళ్తున్నారు ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్ల మధ్య చిన్న వివాదాలు జరుగుతున్న మాట వాస్తవమే. అయినప్పటికీ ప్రత్యేకించి డ్యూటీలో ఉన్న బస్సు సిబ్బందిపై దాడి చేయడం నేరం అటువంటి వారిపై రెండు సంవత్సరాల కారాకార శిక్ష జరిమానా విధించబడును హెచ్చరిక బోర్డులు ఇప్పుడు తెలంగాణ ఆర్టీసీ బస్సులో దర్శనమిస్తున్నాయి దీంతో ఈ బోర్డులను చూసినా ప్రయాణికులు ఆర్టీసీ రవాణా సంస్థ తీసుకున్న నిర్ణయం పై తీవ్రంగా ఖండిస్తున్నారు సంస్థ ఏర్పడిన దగ్గర్నుండి దశాబ్దంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణికులు ప్రయాణిస్తూనే ఉన్నారు అప్పుడు.లేని వివాదాలు డ్రైవర్ల పై దాడులు ఇప్పుడు ఎందుకు జరుపుతున్నాయి అటు ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికుల పట్ల బస్సు సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకుంటే ప్రయాణికులు కూడా సిబ్బందిని గౌరవంగానే చూస్తారని ప్రయాణికులు అంటున్నారు ఏ ప్రయాణికుడైన డ్రైవర్ అన్న అని సంబోధిస్తారే తప్ప దురుసుగా ప్రవర్తించిన దాఖలాలు లేవని ప్రయాణికులు అంటున్నారు.




**ఒకప్పుడు ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులు నిధులు**

ఒకప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఓ ప్రాముఖ్యత కలిగిన స్లోగన్ ఉండేది అదేమిటి అంటే ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులే నిధులు వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తిద్దాం సంస్థను కాపాడుకుందాం మరి స్లోగన్ ఇప్పుడు ఏ ఒక్క బస్సులోను మచ్చుకైనా కనిపించడం లేదు సంస్థకు నిధులుగా ఉన్న ప్రయాణికులు ఇప్పుడు ఉన్నప్పలంగా వివాదాలకు దిగే వారిగా మారారా అనే ప్రశ్నలతో సందేహాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు ఈ విషయాలను గమనంలోకి తీసుకొని ప్రయాణికులు అంటే ఆర్టిసికి విలువైన నిధులుగా భావించి ప్రయాణికులను చులకనగా భావంతో చూడకుండా ప్రయాణికులను గౌరవించి తక్షణమే ఆర్టీసీ బస్సులో వెలసిన హెచ్చరిక పోవడం తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# సీఎమ్మార్ ధాన్యం దుర్వినియోగం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

గరిడేపల్లి జూన్ 24(ప్రజా జ్యోతి): సీఎమ్మార్ ధాన్యం దుర్వినియోగం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్ఐ ఈటె సైదులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డిపల్లి గ్రామ శివారులో గల ఎంకెఆర్ మోడ్రన్ రైస్ మిల్లు లో గత రబీ మరియు ఖరీఫ్ లకు కలిపి 15795.440 మెట్రిక్ టన్నుల సీఎమ్మార్ ధాన్యం కేటాయించబడిందనీ, కానీ అట్టి మిల్లు ఓనర్ మల్లేపల్లి కర్నాకర్ ప్రభుత్వానికి తిరిగి ఇవ్వక పోవడంతో పై అధికారుల ఆదేశానుసారం జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కొంత సిబ్బందితో ఆయా మిల్లులో తనిఖీ చేపట్టారని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన 14,524,091 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ధాన్యం దాదాపు 31.99 కోట్ల రూపాయల విలువ గల ధాన్యం ను మిల్లు ఓనర్ ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా సిఎంఆర్ ధాన్యం ను దృవినియోగ పరిచినట్లు తనిఖీ లో తేలడంతో మిల్లు ఓనర్ పై చట్టపరమైన చర్య కొరుతూ జిల్లా మేనేజర్ పి రాములు చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని యస్ ఐ ఈట సైదులు తెలిపారు.

# పదవీ కాలం ముగియనుండడంతో వీడ్కోలు సర్వసభ్య సమావేశం

గరిడేపల్లి జూన్ 24(ప్రజా జ్యోతి): ఎంపిటిసిలు, ఎంపిపి పదవీకాలం జూన్ 30 తో ముగియనుండడంతో మండల చివరి , వీడ్కోలు సర్వసభ్య సమావేశాన్ని సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో అన్నీ శాఖల అధికారులు ప్రగతి నివేదికల్ని చదివి వినిపించారు. అనంతరం అన్నీ గ్రామాల ఎంపిటిసి లు, ఎంపిపి 5 సంవత్సరాలలో కాలంలో చోటు చేసుకున్న సంఘటనలు, ముఖ్య విషయాలు, తమ తమ అనుభవాల్ని పంచుకున్నారు. తమ పదవీ కాలంలో



సహకరించున్న అధికారులు,ప్రజాప్రతినిధులు ఇరువురు పరస్పరం ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. అనంతరం అన్ని గ్రామాల ఎంపిటిసి లను ఎంపిపి పెండెం సుజాత, వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వనజ, తహసిల్దార్ కవిత, అన్ని శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.

### బ్లాక్ మెయిల్ చేస్తూ గిరిజన వివాహితపై నెలలు తరబడి అత్యాచారం...

# నిందితుడికి అండగా సామాజిక కార్యకర్త

**కేసు వాపస్ తీసుకోవాలంటూ**

**బాధిత మహిళపై దౌర్జన్యం...**

**ఇరువురి పై కేసు నమోదు**

మిర్యాలగూడ, జూన్ 24, (ప్రజాజ్యోతి): ఒంటరిగా ఉన్న గిరిజన మహిళపై..కామంతో కళ్ళు మూసుకున్న ఒకడు కన్నేశాడు... ఎలాగూ ఫోన్ నెంబర్ సేకరించి వేదిస్తూ, బ్లాక్ మెయిల్ చేస్తూ నెలలు తరబడి అత్యాచారానికి పాల్పడ్డాడు.... ఈ అమానుష ఘటనను ఖండించాల్సిన ఓ సామాజిక కార్యకర్తనని చెప్పుకు తిరిగే వ్యక్తి ఆ పని చేయకపోగా... నిందితుడి తరపున వకాల్తా పుచ్చుకొని బాధితురాలు ఇంటికి వెల్లి కేసు వాపస్ తీసుకోవాలంటూ బెదిరించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడడం తో ఇరువురి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలను డి.ఎస్.పి కే.రాజశేఖర్ రాజు, సిఐ నాగార్జున లు వెల్లడించారు. వారి కథనం ప్రకారం పట్టణంలోని అశోక్ నగర్ కు చెందిన తల్లం శివ ప్రసాద్ అలియాస్ శివ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఫోన్ నెంబర్ లు సేకరించాడు.




వాటిలో బాధిత మహిళ ఫోన్ నెంబర్ కూడా ఉండటంతో కొద్దిరోజుల తర్వాత మహిళను ఫోన్లో మెసేజ్లు, అశ్లీల ఫోటోలతో వేధింపులకు గురి చేశాడని,మాయమాటలతో మభ్యపెట్టి, అత్యాచారం చేసి వాటిని ఫోటోలు తీసి భర్తకు, ఇతరులకు చూపిస్తానంటూ బ్లాక్మెయిల్ చేస్తూ గత కొన్ని నెలలుగా అత్యాచారానికి పాల్పడుతున్నాడని తెలిపారు. అతని వేధింపులు రోజురోజుకు ఎక్కువ కావడంతో విసుకు చెందిన సదరు బాధిత మహిళ ఈ సంఘటనపై టు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తో నిందితుడు శివ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.కాగా ఈ సంఘటనపై బాధితురాలు కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ వెళ్లక పూర్వమే కొంతమంది పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుతుండగా సామాజిక కార్యకర్తనని చెప్పుకు తిరిగే సరికొండ రిషికేశ్వర రాజు నిందితుడి తరపున వకాల్తా పుచ్చుకొని, బాధితురాలు ఇంటికి వెళ్లి కేసు వాపస్ తీసుకోవాలంటూ తీవ్ర ఒత్తిడి చేశారని, డబ్బులు ఇస్తామంటూ మభ్య పెట్టారని తాము వినకపోవడంతో తనపై చేయి చేసుకొని దౌర్జన్యానికి పాల్పడ్డారంటూ బాధిత మహిళ తిరిగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తిరిగి ఇరువురిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, తోపాటు పలు కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీకే రాజశేఖర్ రాజు తెలిపారు.నిందితుల్లో శివ ను కోర్టుకు హాజరు పరచగా, సరికొండ రిషికేశ్వర రాజు ను త్వరలో రిమాండ్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.



# ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి

**మండల,జిల్లా స్థాయిలో అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**వారంలో రెండుసార్లు ప్రజావాణి దరఖాస్తులపై సమీక్ష**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 25(ప్రజాజ్యోతి): ప్రజావాణిలో ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్.ప్రియాంక,బి.ఎస్. లతలతో కలసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు పూర్తయినందున అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని,అర్జీదారుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.అర్జీదారులు వివిధ సమస్యలపై ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తులపై వారంలో రెండుసార్లు ఆయా శాఖ అధికారులతో



సమీక్షలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజావాణిలో ఆయా మండలాల్లో మండల స్థాయి అధికారులు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సబంధించి 68,డి.ఆర్.డి.ఓ 07,డి.పి.ఓ 6 అలాగే ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 27 మొత్తం దరఖాస్తులు 108 అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి. మధుసూదన్ రాజు,డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డి.ఈ. ఓ అశోక్, సి.పి.ఓ కిషన్,డి.ఎస్.ఓ మోహన్ బాబు, డి.ఎం.ఓ శర్మ, ఇంజనీరింగ్ అధికారులు, అర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలి

**కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్గొండ జూన్ 24, (ప్రజా జ్యోతి): ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే మొదటి సోమవారం ఆయన నల్గొండ జిల్లా చింతపల్లి, నాంపల్లి మండలాల లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజావాణి కార్యక్రమం జరిగే తీరుతెన్నులను తెలుసుకోవడమే కాకుండా ,మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రజావాణి కార్యక్రమం పై మాట్లాడి సూచనలు, సలహాలు ఇచ్చారు. అంతేకాక జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి మండల ప్రజావాణి నిర్వహిస్తున్నామన్నారు.ఎక్కడి సమస్యలకు అక్కడే పరిస్కారందొరకాలని, ప్రత్యేకించి గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలన్న ఉద్దేశ్యంతో మండల స్థాయి ప్రజావాణి చేపట్టామన్నారు. ప్రతి సోమవారం రెగ్యులర్ గా ప్రజావాణి నిర్వహించాలని,ప్రతి ఫిర్యాదును క్షున్నంగా చదవాలని, పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించాలని,లేకుంటే పిర్యాదుదారుకు స్పష్టంగా చెప్పాలన్నారు.ప్రతి సోమ వారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఆ సమావేశంలో రాబోయే వారం, నెలలో చేయాల్సిన పనులు చర్చించాలని సూచించారు.ఎన్నికల కోడ్ వల్ల రెగ్యులర్ కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడిందని, సుమారు 10 నెలల తర్వాత తిరిగి పాలనపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం కలిగిందని,కొత్త ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం కింద వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నది తెలిపారు. ఇందులో భాగంగా ఇదివరకే ఉచితబస్సు, గృహజ్యోతి,ఆరోగ్య శ్రీ, పథకాలు అమలు చేసిందని,తక్కినవి సైతం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన కింద లబ్ది నేరుగా లబ్ధిదారుకే వెళ్ళాలని, మండల, గ్రామ స్థాయి లో రెగ్యులర్ శానిటేషన్,విద్య,వైద్యం,వ్యవసాయం తదితర



కార్యక్రమాలు నిరంతరం కొనసాగలని కార్యదర్శులకు సూచించారు. ప్రజా పాలన పథకాల అమలు కు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.ప్రతి గ్రామంలో ప్రజా పాలన కింద లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ధరణి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిజమైన రైతు పట్టా కోసం ఇబ్బంది పడరాదని చెప్పారు.పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శిది ముఖ్య పాత్ర అని, ఆయా పథకాల కింద గ్రామ స్థాయిలో లబ్ధిదారులను గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శికి 2 నెలల్లో గ్రామం పై, భూములు అన్నింటి పై పట్టు రావాలని, గ్రామ పంచాయతీ టీమ్ చురుకుగా పని చేయాలని,టీమ్ కు గ్రామంలోని ప్రతి వ్యక్తి పై అవగాహన కలిగి ఉండాలని, గ్రామ స్థాయిలో పరిష్కారం కాని ఫిర్యాదులు మండల స్థాయికి రావాలని, గ్రామ పంచాయతీ టీమ్ బలోపేతం కావాలని,రానున్న రోజుల్లో పంచాయతీ కార్యదర్శి పాత్ర చాలా ముఖ్యమని అన్నారు.గ్రామ పంచాయతీలో మినీ కలెక్టరేట్ లాగా పని చేయాలని,ప్రతి అంశం పై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలో జరిగే పనులు సవ్యంగా జరగాలని,ఎలాంటి ఫిర్యాదులు రావద్దని అన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రజల వద్దనుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులను తన వద్దకు పిలిపించుకుని సమస్యల పై చర్చించి చర్యలు తీసుకున్నారు. దేవరకొండ,చండూరు ఆర్ డి ఓలు శ్రీరాములు, సుబ్రహ్మణ్యం,మండల ప్రత్యేకాధికారులు డి డబ్ల్యుఓ సక్కుబాయి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాసులు, తహసీల్దార్లు, విజయకుమార్, దేవసింగ్, ఎంపిడివోలు సుజాత, మేరీ స్వర్ణకుమారి,ఎంపిపిలు భవాని,శ్వేతా రెడ్డి, ఇతర అధికారులు,తదితరులు హజరయ్యారు.

